


# ప్రజాప్రశ్న


తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 313, పేజీలు - 08

బుధవారం, ఏప్రిల్ 2, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## సైలెంట్ మోడ్‌లోకి బీజేపీ చీఫ్ ఎంపిక

**- బీజేపీ అధిష్టానం ఆచి తూచి అడుగులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం. తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్. తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్ ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట. ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే మిగతా వర్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు అనుమానిస్తున్నారట. నిజానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాతవర్గం ఇప్పటికే అల్టిమేటం జారిచేసిందని సమాచారం. మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు

2లో..

## ఏంటీ అరాచకం.?

**- యూపీ ప్రభుత్వంపై సుప్రీ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఓ కీలక అంశంలో షాకైంది. ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో తాము గతంలో ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించి అధికారులు వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టులో జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై తీవ్రంగా

2లో..

## ముగిసిన హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం

**- ఒప్పందం ప్రకారం 10 శాతం టిక్కెట్లు ఇస్తామన్నఎస్ఆర్‌హెచ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య ఉప్పల్ స్టేడియం కాంప్లిమెంటరీ టిక్కెట్ల వివాదం సద్దుమణిగింది. ఇరువైపుల ప్రతినిధులు మంగళవారం

2లో..

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సమీక్ష

**- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం**
**- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం**
**- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి పరిధిలోని భూముల వివాదం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) వద్ద జరిగిన ఆందోళనలు తెలంగాణలో రాజకీయంగా సెంట్రల్ పాయింట్‌గా మారాయి. ఈ పరిస్థితులను సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మంత్రులతో చర్చించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క ఈ సమీక్షలో పాల్గొన్న వారిలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల



భూమి పై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా యాజమాన్య హక్కులు ఉన్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అంగీకరించారు. ఈ భూమి

2లో..

## తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ

**- ఈ దారుణాలపై రాహుల్ గాంధీ స్పందించరా.?**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి వద్ద భారీగా పోలీసుల్ని మోహరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల

2లో..

## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం



అమరావతి (ప్రశ్న న్యూస్) బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం

2లో..

### చరిత్రలో నిలిచిపోయే రతన్ టాటా ఛారిటీ



2లో..

### ఫిర్యాదులు రాకముందే.. లక్షలాది అకౌంట్లను బ్యాన్

**- తప్పుడు ఖాతాల గుర్తింపు**




2లో..

### నేడు లోక్ సభ ముందుకు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు



2లో..

## కంచ గచ్చిబౌలి భూములపై జోక్యం చేసుకోండి

**- కేంద్ర మంత్రిని కోరిన తెలంగాణ బీజేపీ ఎంపీలు**



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రంగారెడ్డి జిల్లాలోని కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములపై రాజకీయంగా దుమారం రేగుతోంది. హెచ్‌సీయూ భూములు అని, అటవీ భూములు అని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఆ భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్రాన్ని తెలంగాణ బీజేపీ ఎంపీలు కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కంచె గచ్చిబౌలి భూములపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ బీజేపీ ఎంపీలు కలిశారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహా తెలంగాణ బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేశ్ లు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కోరారు. పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని కోరారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరం. దాదాపు 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులతో ఆ ప్రాంతమంతా అలరారుతోందని చెప్పారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ భూములను రియల్ ఎస్టేట్ గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

2లో..

## మే నెల నుండి స్మార్ట్ రేషన్ కార్డులు

**- మంత్రి నాదెండ్ల మనోహర్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఈ ఏడాది మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏప్రిల్ 30తో ఈకేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని సచివాలయంలో మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నట్లు వెల్లడించారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని




## కోల్పోయిన కోటలపై జగన్ గురి

2లో..

**- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణ**



## కాంగ్రెస్ పాలన చాలా వింతగా ఉంది

2లో..

**- బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య**



## 400 ఎకరాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

**- కంచ గచ్చిబౌలి భూములపై భట్టి విక్రమార్క**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) నుంచి భూములను లాక్కొని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏవో వెంచర్లు, ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తెచ్చుకోవాలని గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రయత్నాలు చేయలేదని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ భూములు వెనక్కి తెచ్చామని అన్నారు. ఈ 400 ఎకరాలు విశ్వవిద్యాలయం పరిధిలోనే ఉందని హెచ్‌సీయూ

2లో..

# సైలెంట్ మోడ్‌లోకి బీజేపీ చీఫ్ ఎంపిక

అప్పగిస్తే కేంద్ర మంత్రిపదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిరదట బీజేపీ హైకమాండ్. ఇక మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్‌కు కత్తివిరీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారధిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్‌గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్‌కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

# ఏంటీ అరాచకం.?

స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో ఓ లాయర్, ఓ ప్రొఫెసర్ తో పాటు మరో ముగ్గురి ఇళ్లను ప్రభుత్వం నోటీసులిచ్చి తగిన గడువు ఇవ్వకుండానే కూల్చివేసింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటన తమను షాక్ కు గురిచేసినట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఈ కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం, అమానవీయం అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇది తమ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేస్తోందని తెలిపింది. ఆశ్రయం పొందే హక్కు, చట్టబద్ధమైన ప్రక్రియను ఇది స్పష్టంగా ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని జస్టిస్ ఎఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో కోర్టును ఆశ్రయించిన ఇంటి యజమానులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2023లో హత్యకు గురైన గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌కు చెందినదిగా భూమిగా భావించి అధికారులు తమ క్లయింట్ల నివాసాలను కూల్చేశారని పిటిషనర్ల లాయర్లు కోర్టుకు తెలిపారు. దీంతో కూల్చివేత నోటీసులు ఇచ్చిన తీరుపై కూడా అధికారులను కోర్టు మందలించింది. ఆస్తులపై నోటీసులు అతికించామని రాష్ట్ర న్యాయవాది చెప్పగా, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసులు ఎందుకు పంపారని కోర్టు ప్రశ్నించింది.

# ముగిసిన హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం

నాడు సమావేశమయ్యారు. ఒప్పందం ప్రకారం 10 శాతం టిక్కెట్లు కేటాయిస్తామని సన్ రైజర్స్ హైదరాబాద్ స్పష్టం చేసింది. గతంలో మాదిరిగానే అన్ని కేటగిరీల్లో పాసులు ఇవ్వాలని హెచ్‌సీఏ కోరింది. సన్ రైజర్స్ హైదరాబాద్ సీఈవో షణ్ముగంతో ఇరువర్గాల ప్రతినిధులు టెలిఫోన్‌లో సంభాషించారు. టిక్కెట్ల కేటాయింపు యథావిధిగా కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. దీంతో టిక్కెట్ల వివాదానికి ముగింపు పలికినట్లయింది. సమస్య పరిష్కారమైన అనంతరం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు స్పందించారు. తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం, హెచ్‌సీఏ ప్రతినిధులు వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టారని, వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన ట్వీట్ చేశారు. మనమందరం కలిసి ఉప్పల్‌లో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ లను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం

ప్రజల హక్కు గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు. “పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజి, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం” అని వివరించారు.

# తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ

భూముల్లో జరుగుతున్న విధ్వంసానికి వ్యతిరేకంగా, యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలకు మద్దతుగా వెళ్తారేమోనని పోలీసులు కేటీఆర్ ఇంటికి చేరుకున్నారని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ప్రజా హక్కులను హరిస్తూ, గళాన్ని వినిపించకుండా సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని కేటీఆర్ అన్నారు. అక్కడ ఎలాంటి సమస్య లేకపోతే ఎందుకు ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని ప్రశ్నించారు.

### హెచ్‌సీయూ రాహుల్ గాంధీ వస్తే మేం ఇలా చేయలేదు..

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వస్తే ఆ సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకు రక్షణ కల్పించినట్లు కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో నెలలో ఒకసారి కాదు రెండుసార్లు హెచ్‌సీయూకి రాహుల్ గాంధీ వచ్చారు, అక్కడ ఆయనకు అన్ని రకాల భద్రత, రక్షణ కల్పించామని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేములకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి రాహుల్ గాంధీ నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన సైతం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు.

### రాహుల్ జీ ఈ నాటకాలు ఏంటీ..

కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. మరి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గరకు ప్రతిపక్ష నేతలను ఎందుకు అనుమతించడం లేదు. మమ్మల్ని బయటకు వెళ్లకుండా, హెచ్‌సీయూకు చేరకుండా అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు !! రాహుల్ గాంధీ గారు ఈ కపటత్వం ఎందుకు? నాటకాలు అవసరమా, మీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచానికి ఏ విషయాన్ని దాచడానికి ప్రయత్నిస్తోంది? అని కాంగ్రెస్ అగ్రనేతను కేటీఆర్ ప్రశ్నించారు.

### తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

హైడ్రా, మూసీ పేరుతో ప్రజల ఇండ్లు – హెచ్‌సీయూలో పక్షుల గూళ్లు ఇలా ఏదీ కాంగ్రెస్ ప్రభుత్వం వదలలేదు. నోరున్న జనంపైకి బుల్డోజర్ – నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ దూసుకొస్తున్నాయి. మూసీలో, హైడ్రాలో మూటల వేట – ఆఖరికి హెచ్‌సీయూలోనూ కాసుల వేట మొదలుపెట్టారు. పంటలు ఎండుతున్నాయి నీళ్లు లేవంటూ రైతుల గోస పడుతుంటే ఇక్కడ అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బలకు వన్యప్రాణాల హాహాకారాలు చేస్తున్నాయి. చదువులు చెప్పే చోట విధ్వంసం దారుణం. విలువగల భూములపై వికృత క్రీడ ప్రజలను పాలించే నాయకుడివా భూములు చెరబట్టే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌వా? అప్పుడు ఫుట్‌బాల్‌తో నీకు ఆటవిడుపు, ఇప్పుడు మూగజీవాల ప్రాణాలతో, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా? అని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు ప్రజలను హింసించే పాలన ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం జాగో తెలంగాణ జాగో! అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కంచ గచ్చిబౌలి

# భూముల వ్యవహారంపై సమీక్ష

గురించి గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టులో కొన్ని వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూమి పై తగిన హక్కులను పొందినట్లు మంత్రులు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ భూమిలో ఒక అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) కు చెందని అన్న విషయం స్పష్టం చేశారు.

ఆయన వ్యాఖ్యలు ప్రకారం, ఈ భూమిపై ఎటువంటి వివాదం వస్తే అది కోర్టు ధిక్కరణ కింద పరిష్కారం కానుందని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. రేపు విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

# చరిత్రలో నిలిచిపోయే రతన్ టాటా ఛారిటీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా గతేడాది అక్టోబరు 9న కన్నుమూశారు. ఆయన తన వీలునామాలో ఏం రాశారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా, రతన్ టాటా వీలునామాలోని వివరాలు ఇవేనంటూ జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఆయా కథనాల ప్రకారం తన ఆస్తుల్లో సింహభాగం సేవా కార్యక్రమాలకే వెచ్చించాలని ఆయన నిర్ణయించారు. ఆ మేరకు దాదాపు రూ.3,800 కోట్లను తన పేరుతో ఉన్న ఎండోమెంట్ ఫౌండేషన్, ట్రస్టులకు కేటాయించారు. టాటా సన్స్ లో ఆయనకున్న వాటాలతో పాటు ఇతర ఆస్తులు కూడా ఇందులో ఉన్నాయి. ఒకవేళ ఈ షేర్లను అమ్మాల్సి వస్తే, ప్రస్తుతం ఉన్న వాటాదారులకే అమ్మాలని వీలునామాలో పేర్కొన్నారు. అలాగే, తన సవతి సోదరీమణులు శిరీన్ జజీభోయ్, దియానా జజీభోయ్ లకు రూ.800 కోట్లు విలువ చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, స్టాక్స్‌తో పాటు ఖరీదైన వాచ్‌లు, పెయింటింగ్స్ వంటి విలువైన వస్తువులను కూడా ఇచ్చారు. టాటా గ్రూప్ మాజీ ఉద్యోగి, రతన్ కు అత్యంత సన్నిహితుడైన మోహిన్ ఎం. దత్తాకు కూడా రూ.800 కోట్ల విలువైన ఆస్తులు రాశారు. ఇక తన సోదరుడు జిమ్మీ నావల్ టాటాకు జుహులోని బంగ్లాలో వాటా, కొన్ని వెండి వస్తువులు, బంగారు ఆభరణాలను కేటాయించారు. అలీబాగ్ లోని బంగ్లా, మూడు పిస్టోళ్లను తన ప్రియ మిత్రుడు మెహిల్ మిస్త్రీ పేరు మీద రాసినట్లు తెలుస్తోంది. వీధి కుక్కల సంరక్షణ కోసం ఆసుపత్రులను నిర్మించిన రతన్ టాటా, వాటి సంరక్షణ కోసం రూ.12 లక్షల ఫండ్ ను ఏర్పాటు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రూ.30 వేల చొప్పున వాటి సంరక్షణ కోసం ఖర్చు చేసేలా నిధులను కేటాయించారు. తన జీవిత చరమాంకంలో తనకు సహాయంగా ఉన్న శంతను నాయుడుకు ఇచ్చిన విద్యా రుణాన్ని మాఫీ చేశారు. తన పొరుగింట్లో ఉండే జేక్ మాలిటే అనే వ్యక్తికి ఇచ్చిన రూ.23 లక్షల అప్పును కూడా రద్దు చేశారు. విదేశాల్లో రతన్ టాటాకు రూ.40 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. సీషెల్స్ లో భూములు, మోర్గాన్ స్టాన్లీ, వెల్స్ ఫార్గో వంటి ఆర్థిక సంస్థల్లో బ్యాంకు ఖాతాలు, ఆల్కోవా కార్పొరేషన్, హౌమెట్ ఏరోస్పేస్ వంటి కంపెనీల్లో షేర్లు ఉన్నాయి. ఆయన వద్ద ప్రముఖ బ్రాండ్లకు చెందిన 65 ఖరీదైన చేతి గడియారాలు కూడా ఉన్నాయి. ఈ వీలునామాను 2022 ఫిబ్రవరి 23న రాసినట్లు సమాచారం. దీనిని పరిశీలించి ఆస్తుల కేటాయింపులు చేయాలని ఇప్పటికే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ ప్రక్రియ పూర్తయ్యే సరికి మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది.

# ఫిర్యాదులు రాకముందే.. లక్షలాది అకౌంట్లను బ్యాన్

**– తప్పుడు ఖాతాల గుర్తింపు**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి నెలలో ఏకంగా 97 లక్షల ఖాతాలను బ్యాన్ చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కొరడా ఝుళిపించింది. ఇందులో 14 లక్షల ఖాతాలపై ఫిర్యాదులు రాకముందే వాట్సాప్ చర్యలు తీసుకుంది. తప్పుదోవ పట్టించే ఖాతాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వ్యవస్థ ద్వారా గుర్తించి వాటిని తొలగించింది. భారతదేశంలో 50 కోట్లకు పైగా యూజర్లు వాట్సాప్ వాడుతున్నారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో ఖాతాలు బ్యాన్ చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, వాట్సాప్ తన యూజర్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, అందుకే కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపింది.

**ఖాతాలు ఎందుకు బ్యాన్ చేస్తారు?**

**వాట్సాప్ కొన్ని ప్రత్యేక కారణాల వల్ల ఖాతాలను బ్యాన్ చేస్తుంది. అవేంటంటే**

- స్పామ్ మెసేజ్‌లు పంపడం
- ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేయడం
- థర్డ్ పార్టీ యాప్స్ వాడటం
- ప్రజలను గ్రూపుల్లోకి బలవంతంగా చేర్చడం
- తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం

ఇలాంటి చర్యలకు పాల్పడితే వాట్సాప్ ఖాతాను బ్యాన్ చేసే అవకాశం ఉంది.

### వాట్సాప్ ఏం చెబుతోంది?

“మేము యూజర్ల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. అందుకే ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. ఎప్పటికప్పుడు నిబంధనలు మారుస్తుంటాం. వాటిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటాం” అని వాట్సాప్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

### మీ ఖాతా సురక్షితంగా ఉండాలంటే.?

వాట్సాప్ నిబంధనలు పాటించాలి. ఎవరినీ వేధించకూడదు. తప్పుడు సమాచారం షేర్ చేయకూడదు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఇలా చేస్తే మీ ఖాతా సురక్షితంగా ఉంటుంది. ఒకవేళ మీ ఖాతా పొరపాటున బ్యాన్ అయితే, వాట్సాప్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది.

# నేడు లోక్ సభ ముందుకు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన టీడీపీ మద్దతు ప్రకటించింది. నేడు లోక్ సభకు తప్పనిసరిగా హాజరుకావాలని, సభలోనే ఉండాలని తమ ఎంపీలందరికీ టీడీపీ విప్ జారీ చేసింది. టీడీపీ చీఫ్ విప్ హరీశ్ బాలయోగి 3 లైన్ల విప్ జారీ చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రేపు పార్లమెంటు ముందుకు వస్తున్న నేపథ్యంలో టీడీపీ నాయకత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మోదీ నాయకత్వంలోని ఎన్డీయే సర్కారు ఈ బిల్లును రేపు లోక్ సభలో ప్రవేశపెట్టనుంది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ఎల్లుండి రాజ్యసభలో చర్చ జరగనుంది. ఈ కీలక బిల్లుపై ఉభయ సభల్లో చర్చకు 8 గంటల సమయం కేటాయించారు. అటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా రేపు, ఎల్లుండి తప్పనిసరిగా పార్లమెంటుకు హాజరు కావాలని తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి.

# కంచ గచ్చిబౌలి భూములపై జోక్యం చేసుకోండి

హెచ్ సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని కేంద్ర మంత్రికి తెలిపారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి రాష్ట్ర బీజేపీ ఎంపీలు వినతిపత్రం ఇచ్చారు.

# మే నెల నుండి స్మార్ట్ రేషన్ కార్డులు

తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని మంత్రి అన్నారు. గత ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈకేవైసీ పూర్తైన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని తెలిపారు. అలాగే బుధవారం నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్టు చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్లో 35.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్న మంత్రి రైతులకు 8,279 కోట్ల రూపాయలను చెల్లించామని వెల్లడించారు. 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు జరిగాయని మంత్రి మనోహర్ తెలిపారు. వాట్సప్లోనూ ధాన్యం కోనుగోలు చేసేలా వెసులుబాటు కల్పించామని మొత్తం 16,000 మంది రైతులు వాట్సప్ ద్వారానే ధాన్యం విక్రయించారని తెలిపారు. రాష్ట్రంలోని పోర్టుల ద్వారా తెలంగాణా 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు చేసిందని ఈ ఎగుమతులకు కేంద్రమే అనుమతి మంజూరు చేసిందని అన్నారు. జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం సరఫరా చేస్తామని మంత్రి వెల్లడించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని మంత్రి మనోహర్ వెల్లడించారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని స్పష్టం చేసారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్ను చేర్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆ ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని ఆరోపించారు. దీనిపై విచారణ జరుగుతోందని, త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# 400 ఎకరాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

భావించిందని, కానీ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ భూమిని ప్రభుత్వం తీసుకొని, ప్రైవేటు సంస్థకు బదలాయించిందని తెలిపారు. బదులుగా విశ్వవిద్యాలయాన్ని ఆనుకొని ఉన్న 397 ఎకరాలను హెచ్‌సీయూకు కేటాయించారని తెలిపారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ రికార్డులు, యాజమాన్యాలు చేసిన సంతకాలతో ఆధారాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రజలకు, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఈ విషయం తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. ప్రైవేటు సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపును 2006లో నాటి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. దీనిపై ఆ ప్రైవేటు సంస్థ హైకోర్టుకు వెళ్లిందని, కానీ అది ప్రజల ఆస్తి కాబట్టి నాటి నుంచి పోరాడుతూ వస్తున్నామని అన్నారు. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగిందని, కానీ ఈ భూముల వ్యవహారాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ భూముల వ్యవహారంపై కోర్టులో పోరాడి, వెనక్కి తెచ్చుకున్నామని చెప్పారు. ఈ 400 ఎకరాలను కాపాడి అక్కడ కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా ఒక కార్యాచరణను రూపొందించి ముందుకు సాగుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయమని, తెలంగాణ ప్రజల విజయమని ఆయన వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ పాలన చాలా వింతగా ఉంది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కోల్పోయిన కోటలపై జగన్ గురి

**– ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణ**

అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరుస భేటీలను నిర్వహిస్తోన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. జగన్ 2.0 అంటూ గతంలో ప్రకటించారు జగన్. దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైఎస్ఆర్సీపీలో చేరడం మరింత ఊపునిచ్చినట్టయింది. కాంగ్రెస్‌కు చెందిన మరికొందరు సీనియర్లు వైసీపీ కండువా కప్పుకొంటారనే ప్రచారం సైతం జరుగుతోంది. ఈ పరిస్థితుల మధ్య జగన్ మరోసారి సీనియర్ నాయకులతో భేటీ కానున్నారు. పలు అంశాలపై వారితో చర్చించారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వంపై రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని గుర్తు చేశారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలంటూ పిలుపునివ్వనున్నారు. అదే సమయంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మరోసారి జగన్ భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరఫున నిలబడిన ప్రజా ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రలోభాలు, బెదిరింపులకు తలొగ్గకుండా పార్టీ కోసం నిల్చున్న వారిని స్వయంగా అభినందించనున్నారు. తెలుగుదేశం సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దౌర్జన్యాలు, కిడ్నాప్‌లు చేసినా, కేసులు పెట్టి వేధించినా అన్ని ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి చిత్తశుద్ధి, అంకితభావాన్ని జగన్ ప్రశంసించనున్నారు. వారిని అభినందించనున్నారు. ఈ సమావేశానికి బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లోని ఎనిమిది నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, కో- ఆప్షన్ సభ్యులు హాజరు కానున్నారు. జగన్ వారిని ముఖాముఖి కలుసుకోనున్నారు. ఇటీవలి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో చోటు చేసుకున్న అప్రజాస్వామిక పరిణామాలు చర్చించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపైనా సమావేశంలో పార్టీ అధ్యక్షులు దిశా నిర్దేశం చేస్తారు. ముఖ్యంగా కష్టకాలంలో పార్టీ కోసం అన్ని కష్టాలు ఎదుర్కొని నిలబడిన నాయకులు, ప్రజా ప్రతినిధులకు మరింత స్ఫూర్తినిచ్చేలా ఈ సమావేశం నిర్వహించనున్నారు.

## హెచ్సీయూ భూముల

# విక్రయం ఆపాలి



యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డు బస్టాండ్ సమీపంలో బీజేవైఎం కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ కి వ్యతిరేకంగా హెచ్సీయూ భూములను విక్రయం ఆపాలని డిమాండ్ చేస్తూ. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ సీఎం దిష్టిబొమ్మను దగ్నం చేయకుండా పోలీసులు స్వాధీనం చేసుకొని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబును కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## యాదగిరి లక్ష్మీనరసింహస్వామి

# దర్శనానికి కేసీఆర్ రావాలి



యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఏప్రిల్ 4వ తేదీన గజ్వేల్ లో ఎర్రవెల్లి లో గల తన నివాసంలో ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు కలవనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య వెల్లడించారు. యాదగిరిగుట్ట పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో ఏర్పడిన కరువుతో పాటు యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపైన కెసిఆర్ ను కలిసి వివరించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలంతా మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఈ అంశంపై కెసిఆర్ తోనే నేరుగా రైతులు చెబుతారన్నారు. త్వరలోనే యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి కేసీఆర్ రావాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆహ్వానించనున్నట్లు చెప్పారు. ఈ పాదయాత్రను మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు కొన్యాల నర్సింహరెడ్డి, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, దేవపూజ అశోక్, శారాజీ రాజేష్ తదితరులున్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల ఆహ్వానం: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాల యాల్లో అందుబాటులో దరఖాస్తు ఫారాలు**

**ఆయా శాఖల అధికారులకు శిక్షణ**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లాలోని అర్హులైన వారి నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్శి)లకు చెందిన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఈ మేరకు రాజీవ్ యువ వికాసంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, బ్యాంకర్లతో మంగళవారం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాజీవ్ యువ వికాసం పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో దాదాపు రూ. పదివేల కోట్లతో పథకానికి రూపకల్పన చేసిందని వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ తమ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని వాటి కావాల్సిన పత్రాలు జత చేసి అందజేయాలని సూచించారు. తహసీల్దార్లు కులం, ఆదాయం సర్టిఫికెట్ల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని తెలిపారు. గడువులోగా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి మండల్ లెవెల్ కమిటీకి పంపిస్తారని వివరించారు. ఆ కమిటీ పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత జిల్లా కమిటీకి పంపిస్తారని వెల్లడించారు. అనంతరం అర్హులు ఎంపిక చేసుకున్న రుణాలకు సంబంధించిన శిక్షణను అందజేస్తారని తెలిపారు.మిగతా వివరాలకు జిల్లా బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త కన్నప్ప గొప్ప శివ భక్తుడు





శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)
శివభక్తుడు అంటే వెంటనే గుర్తొచ్చే పేరు భక్తకన్నప్ప. ఈయన ఆటవికుడు అయినా అణువణువునా ఈశ్వర భక్తితో జీవితం గడిపాడు. శ్రీ కాళహస్తిలోని ప్రసిద్ధ దేవాలయాలలో శ్రీ భక్త కన్నప్ప స్వామి దేవాలయం ఒకటి. దీనిని స్థానికులు కన్నప్ప కొండ అని పిలుస్తారు.పురాణాల ప్రకారం,కన్నప్ప ఈ కొండపై ఉండి శివుడిని పూజించేవాడు. కొండపైన ఉన్న ఈ ఆలయానికి చేరుకోవడానికి దాదాపు 300 మెట్లు ఉన్నాయి. ఇక్కడ నుంచి శ్రీకాళహస్తీశ్వర ఆలయ రాజగోపురం మొత్తం 4 గోపురాలు ధ్వజ స్తంభాలు శిఖరాలు సువర్ణముఖి నదీ వీక్షణను అందంగా చూడవచ్చు. భారతదేశంలోని పంచభూత శివలింగ క్షేత్రాలలో శ్రీకాళహస్తి ఒకటి.5 ఆలయాలలో నాలుగు ఆలయాలు తమిళనాడులో ఉండగా. వాయు శివలింగం శ్రీకాళహస్తిలో ఉంది.ఈ దేవాలయం అన్ని శైవ క్షేత్రాలలో చాలా విశిష్టమైనది.ఈ క్షేత్రంలోని శివలింగం నవగ్రహ కవచంతో భక్తులను గ్రహ దోషాల నుండి కాపాడుతుంది సర్ప దోష నివారణకు శ్రీకాళహస్తి ఆలయంలో రాహుకేతు పూజ నిర్వహిస్తారు భక్త కన్నప్ప స్వామి ద్వాపరయుగంలో అర్జునుడే కలియుగంలో తిన్నడిగా అవతరించాడు. ఆ తిన్నడే భక్త కన్నప్పగా కీర్తి గడించాడు అర్జునుడు ఆ జన్మలో శివసాయుజ్యం పొందలేక పోవడాన మరో జన్మ ఎత్తాడు.తండ్రై నాథనాథ దంపతులు తిన్నడి తల్లిదండ్రులు.తిన్నడు బోయ కుటుంబంలో జన్మించినందున రోజూ వేటకు వెళ్ళేవాడు. ఒకరోజు వేటాడటం పూర్తయ్యాక అడవిలోనే ఓ చెట్టుకింద నిద్రపోయాడు. అలా పడుకున్నప్పుడు తిన్నడికి మహాశివుడు కనిపించి కొద్ది దూరంలో ఉన్న గుడికి వెళ్ళమని చెప్పినట్లు కల వచ్చింది. తిన్నడు నిద్ర నుండి మేల్కొనగానే ఒక దుప్పి కనిపించింది. తిన్నడు దాన్ని వేటాడుతూ వెళ్ళి మొగలేరు చేరుకున్నాడు. అక్కడ సరిగ్గా తనకు కలలో కనిపించిన శివలింగం దర్శనమిచ్చింది తిన్నడు మురిసిపోయి అయ్యా శివయ్యా నీకు నామీద ప్రేమ ఉంటే మా ఇంటికి రా అని పిలిచాడు. మహాశివుడు రాకపోవడంతో తిన్నడు ఇల్లూవాకిలీ మరచి అక్కడే ఉండిపోయాడు. ఇక పొద్దస్తమానం శివుని సేవలోనే గడపసాగాడు. ఉదయం లేస్తూనే శివలింగం ఉన్న ప్రదేశాన్ని ఊడ్చి శుభ్రం చేస్తాడు. నోటితో నీళ్ళు తెచ్చి శివలింగానికి అభిషేకం చేస్తాడు.చేతుల్లో పట్టినన్ని బిల్వపత్రాలు తెచ్చి లింగాన్ని అలంకరిస్తాడు. వేటాడి తెచ్చిన మాంసాన్ని నైవేద్యంగా సమర్పిస్తాడు. అదే ఊరిలో ఉన్న శివగోచార అనే భక్తుడికి తిన్నడి తీరుతెన్ను నచ్చలేదు.నోటితో నీళ్ళు తెచ్చి శివలింగంమీద పోయడం,మాంసాహారం నైవేద్యంగా పెట్టడం అంతా జుగుప్స కలిగించింది. మహాశివా ఈ విపరీతాన్ని నేను చూడలేకపోతున్నాను పాపపంకిలమైన పనులు చేయడమే కాదు చూడటమూ ఘోరమే. ఇంతకంటే చనిపోవడం మేలు.అని దుఃఖిస్తూ తలను శివలింగానికి కొట్టుకుని చనిపోబోయాడు. మహాశివుడు చిరునవ్వు నవ్వి ఆగు.తొందరపడకు. ఇక్కడే దాక్కుని ఏం జరగబోతోందో చూడు. అన్నాడు.శివగోచారుడు మహాశివుడు చెప్పినట్లే చేశాడు.శివలింగం చాటుగా వెళ్ళి నిలబడ్డాడు.అప్పుడే నోటితో నీళ్ళు తెచ్చిన తిన్నడు ఎప్పట్లాగే శివలింగానికి అభిషేకం చేశాడు.బిల్వపత్రాలతో అలంకరించి మాంసాన్ని నైవేద్యంగా సమర్పించి పూజ చేశాడు.అయితే శివుడు తనకు పెట్టిన నైవేద్యాన్ని ఆరగించలేదు. ఎందుకిలా జరిగింది, శివుడు తనను తిరస్కరిస్తున్నాడా అనుకుని బాధగా చూశాడు తిన్నడు.తీరా చూస్తే, శివుడి కంటిలోంచి కన్నీరు కారుతోంది .రుద్రుని నేత్రంలోంచి కన్నీరు కారడం తిన్నడు భరించలేకపోయాడు. తిన్నడు పరిగెత్తుకుంటూ వెళ్ళి ఔషధ మొక్కల ఆకులు తెచ్చి,రాతిమీద నూరి,దానితో కంటికి కట్టు కట్టాడు.తీరా చూస్తే,రెండో కంటి నుండి రక్తం కారుతోంది.ఇక తిన్నడు సహించలేకపోయాడు. బాణంతో తన కన్ను తొలగించి మహాశివునికి అమర్చాడు. కానీ అప్పుడు మొదటి కంటిలోంచి రక్తం కారడం మొదలైంది.తిన్నడు మరింత దుఃఖిస్తూ,శివా, విచారించకు.నా రెండో కన్ను కూడా తీసి పెడతాను.అంటూ శివుడికి రక్తం కారుతున్న కంటిని గుర్తించేందుకు తన కాలిని, ఆ కన్ను దగ్గర పెట్టి,రెండో కంటిని పెకిలించి తీసి శివునికి అమర్చబోయాడు. అదంతా వెనకనుంచి చూస్తున్న శివగోచారి ఆశ్చర్యానికి అంతు లేకపోయింది.తిన్నడి అపరిమిత భక్తిప్రపత్తులకు శివుడు ప్రత్యక్షమయ్యాడు. తిన్నడు మరో కన్ను పెకిలించకుండా వారించి, భక్తా,నీ నిస్వార్థ భక్తికి మెచ్చాను కన్ను అప్పగించిన నువ్వు ఇకపై కన్నప్పగా ప్రసిద్ధమౌతావు. సిసలైన భక్తుడిగా చిరస్థాయిగా నిలిచిపోతావు.అంటూ శివసాయుజ్యాన్నీ ప్రసాదించాడు. శివగోచారుడు ఆ ఉదంతాన్ని కళ్ళప్పగించి చూస్తుండిపోయాడు.

ఇక్కడ నుంచి శ్రీకాళహస్తీశ్వర ఆలయ రాజగోపురం, మొత్తం 4 గోపురాలు ధ్వజ స్తంభాలు శిఖరాలు సువర్ణముఖి నదీ వీక్షణను అందంగా చూడవచ్చు.భారతదేశంలోని పంచభూత శివలింగ క్షేత్రాలలో ఈ క్షేత్రంలోని శివలింగం నవగ్రహ కవచంతో భక్తులను గ్రహ దోషాల నుండి కాపాడుతుంది.
శ్రీకాళహస్తిలో కన్నప్ప కొండపై భక్తకన్నప్ప ఆలయం ఉంది. ఇక్కడినుండి శ్రీకాళహస్తి దేవాలయ దృశ్యాలు చూడవచ్చు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన గిరీషా, కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి (ప్రశ్న న్యూస్) ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా , కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొని పింఛన్లు లు పంపిణీ చేశారు.

పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో మాసవరపు వీధిలో నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి దివ్యాంగులైన లాలం శ్రావణికి, వితంతువు గుండా సోమమ్మకు ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పింఛనుతో పాటు అభయ హస్తం పింఛను అందించారు. లాలం సింహాచలం కు ఎన్.టి.ఆర్. భరోసా వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆడియో సందేశాన్ని చరవాణి ద్వారా లబ్ధిదారులుకు వినిపించారు. పింఛన్లు అందుతున్న తీరును లబ్ధిదారులకు అడిగి తెలుసుకున్నారు. కనీస పింఛను నాలుగు వేల రూపాయలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఎన్ టి ఆర్ భరోసా సామాజిక పింఛన్లు కింద వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, కళాకారులకు తదితర అన్ని రంగాలకు చెందిన వాటికి కనీస పింఛను నాలుగు వేల రూపాయలు కాగా గరిష్టంగా పదిహేను వేల రూపాయలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శచిదేవి, పరవాడ మండలం ఎంపీడీఓ.కె ధర్మారావు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జి పంచాకర్ల ప్రసాద్, పరవాడ మండలం టి డి పి అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అవకాశం ఇచ్చారు

**ఇక జగిత్యాల అభివృద్దే ధ్యేయంగా పయనిస్తా**

**సిఎం రేవంత్ తో కలిసి పనిచేస్తా: ఎమ్మెల్యే డా సంజయ్**

**-నూకపల్లి,నర్సింగాపూర్ 188 ఎకరాలను జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్, అసెంబ్లీ లో తీర్మానం**

**-అమృత్ స్కీమ్ లో 3 ఏండ్లలో ప్రతి ఇంటికి త్రాగు నీరు**

**-రాష్టంలో అతి పెద్ద ప్రాజెక్ట్ 4520 డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ కాలని**

**-రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ అమలు**

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సర్వే పూర్తి 350 కోట్ల పైగా నిధులతో డి పి ఆర్ సిద్ధం**



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)జగిత్యాల పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పలు అభివృద్ధి అంశాలపై మాట్లాడారని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం జగిత్యాల అభివృద్ధి చేయటం నా బాధ్యత అని, జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి గారితో కలిసి పనిచేస్తానని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయంలో గతంలో ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ లో భాగంగా జగిత్యాల లో 300 ఎకరాలలో కాడ ఏర్పాటు చేశారని అన్నారు. 1973-74 లో చల్ గల్ వాలంతరీ కేంద్రం,1980 లో పొలాస వ్యవసాయ పరిశోధన కేంద్రం స్థాపనకు బీజం పడిందని తెలిపారు. జగిత్యాల పట్టణంలో 14 జోన్ల లో 121 సర్వే నంబర్ లను మార్పు చేయడం జరిగిందని తెలిపారు.కాంక్రీట్ జంగల్ గా మారిన జగిత్యాల ను పరిసర గ్రామాలను సైతం కలిపి అభివృధి విస్తరణ కు కృషి చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం అభివృద్ధి చేయటం నా బాధ్యత అని అన్నారు.రాష్ట్రంలో అతి పెద్ద ప్రాజెక్ట్ 4520 డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ కాలని అన్నారు. మల్యాల మండలం నూకపల్లి, నర్సింగాపూర్ 188 ఎకరాలను జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్, అసెంబ్లీ లో తీర్మానం చేయటం జరిగింది, గవర్నర్ ఆమోదం మాత్రమే మిగిలి ఉందని అన్నారు.కేంద్ర పట్టణ, గృహ నిర్మాణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను గతంలో కలిసి అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేటం జరిగిందని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎస్ కె కన్సల్టెన్సీ ఆద్వర్యం లో సర్వే పూర్తి అయిందని అన్నారు. 350 కోట్ల పైగా నిధులతో అధికారులు డి పి ఆర్ సిద్ధం చేయటం జరిగిందని అన్నారు. ప్రణాళిక ప్రకారం జగిత్యాల పట్టణం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.మాస్టర్ ప్లాన్ ద్వారా రైతులకు ఎలాంటి నష్టం కలగదని తెలిపారు.అమృత్ స్కీమ్ లో 3 ఏండ్ల లో ప్రతి ఇంటికి త్రాగు నీరు వస్తుందని, యు ఐ డి ఎఫ్ ప్రకారం 1 లక్ష జనాభా ఉన్న పట్టణానికి కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యం తో అమృత్ స్కీమ్ అమలు చేస్తూ నిధులు కూడా మంజూరు అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, క్యాదసు నాగయ్య, పద్మావతి పవన్, మల్లవ్వ, తిరుమలయ్య, కుసరి అనిల్, కొలగనిసత్యం, శ్రీనివాస్,దుమాల రాజ్ కుమార్, శరత్ రావు,కోటేశ్వర రావు, శ్రీరామ్ భిక్షపతి, వెంకటేష్, శ్రీకాంత్, గట్టురాజు, మార రవిశంకర్, రహీం,తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



ప్రకాశం (ప్రశ్న న్యూస్) పేదరికం లేని సమాజమే తమ ప్రభుత్వ ధ్యేయమని, పి 4 మార్గదర్శి, బంగారు కుటుంబం కాన్సెప్ట్ తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, పైడిపాడులో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా 1వ తేదీ ఉదయాన్నే పేదల తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నాం. రూ. 2,722 కోట్లతో ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. రూ1000 పింఛన్ పెంచడానికి జగన్ కి ఐదేళ్లు పట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ. 4 వేలకు పెంచాం. వికలాంగులకు రూ.1500 ఉన్న పింఛన్ ని రూ 3 వేలకు పెంచింది తెలుగుదేశమే, ఆ రూ. 3 వేలను మళ్లీ రూ. 6 వేలకు పెంచింది చంద్రబాబు అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 9 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్ళిపోయింది. చంద్రబాబు తన పాలనా దక్షతతో ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీరుస్తూ మరో వైపు సంక్షేమం,అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పేదరికం లేని సమాజమే మా ప్రభుత్వ ధ్యేయం. పి 4..మార్గదర్శి, బంగారు కుటుంబం కాన్సెప్ట్ తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 శాతం ఉన్న పేదలను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలి. ఏప్రిల్ నెల సంస్కరణ వాదుల మాసం. డా.బి. ఆర్ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, చంద్రబాబు నాయుడు వంటి సామాజికవేత్తలంతా ఈ నెలలోనే పుట్టారని వారి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మంత్రి డా.డోలా వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

# పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

**-ఎన్టీఆర్ భరోసాతో పేదలకు ఆర్థిక స్వావలంబన**

**- పేదల సేవే పరమావధిగా ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ - జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**



విజయవాడ ( ప్రశ్న న్యూస్)పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని, పేదల సేవే పరమావధి అన్న స్ఫూర్తితో లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలనలో భాగంగా మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి విజయవాడ రూరల్, గొల్లపూడి రెండో సచివాలయం పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు. వివిధ కేటగిరీల లబ్ధిదారులు పెదపూడి అనిల్ కుమార్, ఎం.గుణశేఖర్, ఏపూరి మురళి, కోపూరి సంధ్యారాణి, మందా బ్యూలాకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉదయం ఏడు గంటలకు పంపిణీని ప్రారంభించి, 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజే పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీకి కృషిచేయడం జరుగుతోందన్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీఎల్డీవో నిర్మల, ఎమ్మార్వో సుగుణ, ఎంపీడీవో మురళీకృష్ణ, ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, పంచాయతీకార్యదర్శి ఎం.స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, బుధవారం 2, ఏప్రిల్ 2025

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లలో రోగు లకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో గుర్తింపు నిలుస్తారు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా మనోరబాద్ మండలం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్, పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారని.జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిదేనని, అన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణకు ప్రభుత్వ ఆసుపత్రులు తార్కాణాలు గా నిలుస్తాయని అన్నా రు .ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమింగ్ లకు అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

**ఎస్పీ శ్రీ. ఉదయ్ కుమార్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ఐపీల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.ఐపీల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులపై...మీడియాపై పోలీసుల దాడి అప్రజాస్వామికం

- హెచ్ సీ యూ భూముల విక్రయం విరమించుకోవాలి
- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి సెల్ నియోజకవర్గం నాయకులు: పోతు అనిల్ కుమార్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) విద్యార్థుల పై, మీడియా పై పోలీసులు దాడి చేసి,అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని, అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం వేములవాడ నియోజకవర్గం నాయకులు పోతు అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు చేస్తున్న నిరసనను పోలీసులు అడ్డుకొని విద్యార్థుల పై దాడి చేస్తూ కనీసం మహిళలని కూడా చూడకుండా వారిని దేశద్రోహుల్లా అరెస్టు చేయడం అమానుశమని,మీడియా కవరేజ్ కోసం వెళ్లిన మీడియా పై దాడి చేయడం అప్రజాస్వామికమని ఈ ఘటనను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని,యూనివర్సిటీ కి చెందిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడమే ఇందిరమ్మ రాజ్యమా? అని, ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయలేని అసమర్థత నాయకుడు రేవంత్ రెడ్డి అని, విద్యార్థుల జోలికి వస్తే బిఆర్ఎస్వీ చూస్తూ ఊరుకోదని సీఎం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల దిలీప్, ఎండి పర్వేజ్, శివ, రాకేష్, సందీప్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రథమంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వం

- అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా సంక్షేమపథకాలు అమలు - రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి : పొన్నం ప్రభాకర్
- సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని విప్ ఆదితో కలిసి ప్రారంభించిన మంత్రి పొన్నం







**వేములవాడ/సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి దేశంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి పొన్నం,విప్ ఆది,కలెక్టర్,ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతీ లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు.మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే



గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు, మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

**- జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..**

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని వెల్లడించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా లక్షా 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప,అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి,జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జయంతి...! రథోత్సవం...!! గోడప్రతి ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో ఈనెల 12 న శ్రీ విశ్వావసు నామ సంవత్సర,చైత్ర పౌర్ణమి,శనివారం రోజున నిర్వహించే "శ్రీ హనుమాన్ జయంతి-రథోత్సవం"ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గోడ ప్రతిని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్ ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్,ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

**- వొడ్యాల వేణు-హరిత దంపతులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్)వేములవాడ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి-శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వొడ్యాల వేణు-హరిత దంపతులు వారి నివాసానికి వెళ్లి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి, శాలువాలతో ఘనంగా సన్మానించి,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, వేములవాడ పట్టణాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి, ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రేషన్ దుకాణాల ద్వారా మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తాం అని చెప్పిన విధంగానే మేడ్చల్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలతోపాటు మేడ్చల్ మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సన్న బియ్యం తీసుకునేందుకు ప్రజలు రేషన్ దుకాణాల ముందు క్యూ లైన్ లో నిల్చున్నారు. మేడ్చల్ మండలంలో పలు రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, నాయకులు శేఖర్ గౌడ్, సద్ది ప్రకాష్ రెడ్డి, సంతోష్, మేడ్చల్ మున్సిపల్ యూత్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పరిశుభ్రత పాటించాలి

**గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి**

**- ప్రత్యేక అధికారి గిరిష.**



అనకాపల్లి (ప్రశ్న న్యూస్)భవిష్యత్ తరాలు కలకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలంటే పరిశుభ్రమైన వాతావరణాన్ని వారికి అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి గిరిషా తెలిపారు. మంగళవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లి గ్రామంలో కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటి కి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాలని, కాలువలలో చెత్తను వేయవద్దని, ఇంటిలో చెత్తను వేరుచేసి తడిచెత్తను ఎప్పటికప్పుడు పంచాయ తీ సిబ్బందికి అందించాలని, పొడి చెత్తను వారానికి ఒకసారి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శాచి దేవి, పరవాడ మండలం ఎంపీడీఓ. కె ధర్మారావు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జి పంచాకర్ల ప్రసాద్, పరవాడ మండలం టి డి పి అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లలో రోగు లకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో గుర్తింపు నిలుస్తారు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా మనోరబాద్ మండలం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్, పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారని.జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిదేనని, అన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణకు ప్రభుత్వ ఆసుపత్రులు తార్కాణాలు గా నిలుస్తాయని అన్నా రు .ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమింగ్ లకు అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

**ఎస్పీ శ్రీ. ఉదయ్ కుమార్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ఆన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ఐపీల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.ఐపీల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వాహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులపై...మీడియాపై పోలీసుల దాడి అప్రజాస్వామికం

- హెచ్ సీ యూ భూముల విక్రయం విరమించుకోవాలి
- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి సెల్ నియోజకవర్గం నాయకులు: పోతు అనిల్ కుమార్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) విద్యార్థుల పై, మీడియా పై పోలీసులు దాడి చేసి,అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని, అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం వేములవాడ నియోజకవర్గం నాయకులు పోతు అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు చేస్తున్న నిరసనను పోలీసులు అడ్డుకొని విద్యార్థుల పై దాడి చేస్తూ కనీసం మహిళలని కూడా చూడకుండా వారిని దేశద్రోహుల్లా అరెస్టు చేయడం అమానుశమని,మీడియా కవరేజ్ కోసం వెళ్లిన మీడియా పై దాడి చేయడం అప్రజాస్వామికమని ఈ ఘటనను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని,యూనివర్సిటీ కి చెందిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడమే ఇందిరమ్మ రాజ్యమా? అని, ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయలేని అసమర్థత నాయకుడు రేవంత్ రెడ్డి అని, విద్యార్థుల జోలికి వస్తే బిఆర్ఎస్వీ చూస్తూ ఊరుకోదని సీఎం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల దిలీప్, ఎండి పర్వేజ్, శివ, రాకేష్, సందీప్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రథమంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వం

**- అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా సంక్షేమపథకాలు అమలు - రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి : పొన్నం ప్రభాకర్**

**- సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని విప్ ఆదితో కలిసి ప్రారంభించిన మంత్రి పొన్నం**







**వేములవాడ/సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి దేశంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి పొన్నం,విప్ ఆది,కలెక్టర్,ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతీ లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు.మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే



గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు, మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

**- జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..**

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని వెల్లడించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా లక్షా 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప,అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి,జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జయంతి...! రథోత్సవం...!! గోడప్రతి ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో ఈనెల 12 న శ్రీ విశ్వావసు నామ సంవత్సర,చైత్ర పౌర్ణమి,శనివారం రోజున నిర్వహించే "శ్రీ హనుమాన్ జయంతి-రథోత్సవం"ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గోడ ప్రతిని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్ ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్,ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

**- వొడ్యాల వేణు-హరిత దంపతులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్)వేములవాడ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి-శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వొడ్యాల వేణు-హరిత దంపతులు వారి నివాసానికి వెళ్లి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి, శాలువాలతో ఘనంగా సన్మానించి,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, వేములవాడ పట్టణాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి, ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రేషన్ దుకాణాల ద్వారా మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తాం అని చెప్పిన విధంగానే మేడ్చల్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలతోపాటు మేడ్చల్ మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సన్న బియ్యం తీసుకునేందుకు ప్రజలు రేషన్ దుకాణాల ముందు క్యూ లైన్ లో నిల్చున్నారు. మేడ్చల్ మండలంలో పలు రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, నాయకులు శేఖర్ గౌడ్, సద్ది ప్రకాష్ రెడ్డి, సంతోష్, మేడ్చల్ మున్సిపల్ యూత్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పరిశుభ్రత పాటించాలి

**గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి**

**- ప్రత్యేక అధికారి గిరిష.**



అనకాపల్లి (ప్రశ్న న్యూస్)భవిష్యత్ తరాలు కలకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలంటే పరిశుభ్రమైన వాతావరణాన్ని వారికి అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి గిరిషా తెలిపారు. మంగళవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లి గ్రామంలో కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటి కి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాలని, కాలువలలో చెత్తను వేయవద్దని, ఇంటిలో చెత్తను వేరుచేసి తడిచెత్తను ఎప్పటికప్పుడు పంచాయ తీ సిబ్బందికి అందించాలని, పొడి చెత్తను వారానికి ఒకసారి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శాచి దేవి, పరవాడ మండలం ఎంపీడీఓ. కె ధర్మారావు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జి పంచాకర్ల ప్రసాద్, పరవాడ మండలం టి డి పి అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మూగజీవాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

**గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెల ఏర్పాటు**

**ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిర్మాణం**

**కలెక్టర్ డా .లక్ష్మీశ, విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (ప్రశ్న న్యూస్)వేసవి ఎండల దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ డా. .లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 48 నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని మంగళవారం మరో 143 ఆవాసాల్లో తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వేసవి తాగునీటి కార్యాచరణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యమైన పాయింట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇదే విధంగా పశు సంపదకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక నీటి తొట్టె నిర్మాణానికి రూ. 33 వేలు మంజూరవుతుందన్నారు. జిల్లాలోని 780 ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్, అనంత్ అంబానీ రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన : జిల్లా ఎస్పీ దామోదర్



ప్రకాశం (ప్రశ్న న్యూస్)పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈ నెల 2న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు అనంత్ అంబానీ తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దామోదర్ జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు.హెలిప్యాడ్ ప్రదేశం, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి జనరల్ పబ్లిక్ పార్కింగ్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. చుట్టూ ఉన్న ప్రదేశమును డ్రోన్ కెమెరాతో జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్ నుంచి డయాస్ వరకు ఉన్న రూట్ ను, స్టాల్స్ ప్రదేశమును క్షుణ్ణంగా పరిశీలించి, మంత్రి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా మరియు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశం లో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూమి పూజ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

## అమిత్ షా వ్యవహారాన్ని గల్లీ గల్లీకి తీసుకెళ్తా

**- ఎండి గౌస్ మోహినుద్దీన్**

**- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్లను నియమించిన డీసీసీ పొదెం వీరయ్య**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కొత్తగూడెం కో-ఆర్డినేటర్ గా ఎండి గౌస్ మోహినుద్దీన్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు

హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రతి వీధికి తీసుకువెళ్లడానికి తాను కృషి చేస్తానని గౌస్ తెలిపారు.

# వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో ఎన్ఎంసీ ప్రకారం ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి

**"పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలి**

**సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి**

**సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి**

**నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులకు అభినందనలు**

**వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్"**

విజయవాడ ( ప్రశ్న న్యూస్ ) వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి. మల్లేశ్వరీ ల చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, ఈ నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీంతో వైద్యుల పనితీరుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. విదేశాల్లో ఉన్న వైద్యుల విషయం లో కొంత సమస్య ఉన్నప్పటికీ వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. వైద్యులు నైతిక విలువలు పాటించాలని, అవసరం ఉన్నా లేకపోయినా యాంటిబయోటిక్స్ వాడించడం, టెస్ట్ లు పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదన్నారు. నేడు వైద్య వృత్తి వ్యాపారమైందన్న విమర్శలకు చెక్ పెట్టాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. అయితే కొంత మంది రోగులు, వారి బంధువులు ఎక్కువ టెస్ట్ లు రాసి, ఎక్కువ మందులు రాసిన వారే మంచి వైద్యులన్న ఆలోచన లో ఉన్నారని, వారు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని, అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు




జరిగేలా వైద్యం అందించాలన్నారు. ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటారని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కాల్వకొల్లు వెంకట సుబ్బ నాయుడు, డాక్టర్ దుగ్గమాటి శ్రీహరిరావు, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావుబాబు, డాక్టర్ చుండూరి మల్లీశ్వరి లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, ఏపీఎంసీ రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, ఎన్టీయర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద ఘటనపై స్పందించిన పెమ్మసాని

**- అవనిగడ్డ వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన తెనాలి వాసులు**

**- మృతుల బంధువులతో ఢిల్లీ నుంచి సంప్రదించిన పెమ్మసాని**

**- ప్రభుత్వం సహకారం అందేలా ప్రయత్నిస్తానని భరోసా**



గుంటూరు (ప్రశ్న న్యూస్)ప్రజల పట్ల తనకున్న మానవత్వాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ మరోసారి నిరూపించుకున్నారు. ఢిల్లీలో ఉంటూనే పార్లమెంటు ప్రజల బాగోగులపై, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న ఆయన మరోసారి తన బాధ్యతను నిర్వర్తించారు. తెనాలికి చెందిన గిడుగు రవీంద్ర మోహన్ బాబు కుటుంబానికి జరిగిన కారు ప్రమాద ఘటన పై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. ప్రమాదఘటనపై, సత్వర చర్యలపై సబ్ కలెక్టర్ సంజనా సిన్హాకు పలు సూచనలు కూడా అందజేశారు. వివరాల్లోకి వెళితే కృష్ణాజిల్లా అవనిగడ్డలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలిలోని చెంచుపేటలో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందగా, ఇద్దరు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తీవ్ర గాయాల నడుమ చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో గిడుగు రవీంద్ర మోహన్ బాబు (55), తల్లి అరుణ(52) తో పాటు ఐదేళ్ల చిన్నారి సాత్విక, మరో నెల రోజుల పసికందు మరణించడం విచారకరం. ఘటనలో తీవ్రంగా గాయపడిన గిడుగు సందీప్, పల్లవి ప్రస్తుతం విజయవాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఘటనను వార్తా కథనాల ద్వారా తెలుసుకున్న పెమ్మసాని తక్షణమే స్పందిస్తూ మృతుల బంధువులను, ఆసుపత్రి వర్గాలను ఢిల్లీ నుంచి ఫోన్ ద్వారా సంప్రదించారు. ఓ వైపు పార్లమెంట్ సమావేశాలు పాల్గొంటూనే మరోవైపు స్పందిస్తూ, ఘటన జరగడానికి గల కారణాలను, అలాగే చికిత్స అందుతున్న విధానాన్ని వైద్యులను కూడా అడిగి తెలుసుకున్నారు. కాగా సందీప్, పల్లవిలకు మంగళవారం నాడు ఎంఆర్ఐ స్కాన్ తీసిన తర్వాత ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని అయితే, తొడ ఎముకలకు ఫ్రాక్చర్ అయినందువల్ల సర్జరీ చేసే అవకాశం ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. చనిపోయిన తల్లిదండ్రుల, చిన్నారుల మృతదేహాలను తెనాలిలోని స్వగృహానికి ఇప్పటికే తరలించగా అక్కడి పరిస్థితిపైనా మృతుల చెందిన తెనాలిలోని బంధువులతో అక్కడి పరిస్థితిపై పెమ్మసాని వాకబు చేశారు. ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటనపై తాను దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని, గుండె నిబ్బరం చేసుకుని సందీప్ దంపతులకు అందరమూ అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం తరపున సాయం అందేలా చూసే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా సందీప్ బంధువులకు పెమ్మసాని వివరించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబం పట్ల స్పందించిన పెమ్మసాని మానవతా దృక్పథానికి సందీప్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ విపత్తు నివారణ నిధికి రూ.13,693 కోట్లు కేటాయింపు

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి**



ఢిల్లీ (ప్రశ్న న్యూస్)జాతీయ విపత్తు నివారణ నిధి కోసం 2025-26 వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.13,693 కోట్లు కేటాయించిందని, 2022 ఫిబ్రవరి 28న రూపొందించిన మార్గదర్శకాల మేరకు భూకంపం, వరదలు, తుఫాన్లు, గాలివానలు, ఉష్ణతరంగాలు హీట్‌వేవ్ వంటి విపత్తుల నివారణకు ఈ నిధిని ఉపయోగించవచ్చని కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బదులిచ్చారు. జాతీయ విపత్తు నివారణ నిధి నేషనల్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్ కింద చేపట్టిన విపత్తు నివారణ, గత ఐదేళ్లలో అమలు చేసిన ప్రాజెక్టుల వివరాలు, కేటాయించిన నిధులు, విపత్తు నివారణ కోసం ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ మంగళవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో వరదల నియంత్రణకు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, పుణే నగరాల్లో రూ. 3075.65 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టగా, గ్లేషియల్ లేక్ అవుట్‌ఫ్లోడ్స్ నివారణ ప్రాజెక్టులు రూ.150 కోట్లతో అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో, రూ.1000 కోట్లతో 15 రాష్ట్రాల్లో కొండ చరియల ల్యాండ్‌స్లైడ్ నివారణ ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, ఝార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ వంటి 12 కరువు పీడత రాష్ట్రాల్లో రూ. 2022.16 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టగా, ఎండిఎంఎఫ్ నుంచి రూ.1200 కోట్లు కేంద్రం వాటాగా కేటాయించిందని, మెరుపు పిడుగుల నుండి రక్షణకు ఆంధ్రప్రదేశ్ సహా 10 రాష్ట్రాల్లో రూ. 186.78 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టగా, ఎన్డిఎంఎఫ్ నుంచి రూ.121.14 కోట్లు కేటాయించిందని, అరణ్య ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు 19 రాష్ట్రాల్లోని 144 జిల్లాల్లో రూ.818.92 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టగా, ఎన్డిఎంఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ నుంచి రూ.690 కోట్లు కేంద్రం వాటా కేటాయించిందని, ఈ పథకంలో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, చతిస్గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఝార?ండ్ కర్ణాటక, కేరళ, మణిపూర్, మహారాష్ట్ర, మిజోరం, మధ్యప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, ఒడిశా తమిళనాడు, తెలంగాణ, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు.

## ప్రభుత్వ విప్ ఆది ని సన్మానించిన సయ్యద్ సాబీర్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ పండుగ సందర్భంగా పట్టణం (తిప్పాపురం) కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ సాబీర్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి,తన నివాసానికి స్వయంగా విచ్చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినందుకు సయ్యద్ సాబీర్ ఆదికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. 210 కోట్ల తో గంధమల్ల తో పాటు బస్వా పురం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డి సి ఎస్ ఓ వనజాత, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, సంబంధిత తహసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ ఆసుపత్రి లో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు.

**నూతనంగా స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి. సోని ని నియమించినారు.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని, స్త్రీ వైద్య నిపుణురాలని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని పేద ప్రజలకు సేవ చేసి వారి బాగోగలను చూడాలని మంచి పేరు సంపాదించుకోవాలని వైద్యులను కలెక్టర్ ప్రకటనలో వారికి తెలియపరిచినారు వారితో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలి



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం సిరిపురం గ్రామంలో సిరిపురం సబ్ సెంటర్ గద్దలపల్లి పి ఎచ్ సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎండకాలంలో వచ్చే వడ దెబ్బ వడగాలుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం అవగాహన కల్పించారు. ప్రయాణించాల్సి వస్తే పొద్దున సాయంత్రం బయటకు వెళ్లే ముందు తలకు రుమాలు గోడుగు ఉపయోగించుకోవాలని నీళ్లు వెంట ఉంచుకోవాలని సూచించారు. వేసవిలో ఓఆర్ఎస్ గాని నిమ్మరసం ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగాలి వడ దెబ్బ తగిలిన వారు సొమ్మసిల్లీ పోవడం తలనొప్పి జ్వరం వేగంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ సలహాలు సూచనలు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్పిసిహెచ్ శ్రీజ ఏఎన్ఎం వీరమ్మ , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# అటల్ బిహారీ వాజ్ పేయి పేరుతో పార్టీ కార్యాలయంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు

**మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నాడు కీ? శే? శ్రీ అటల్ బిహారి వాజపేయి 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో వారి జీవిత చరిత్ర ఫొటోస్ తో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అదేవిధంగా వారు మన మెదక్ విచ్చేసినప్పుడు వారి కరిసినటువంటి వారి ఫొటోస్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అనంతరం జిల్లాస్థాయి సమావేశం జరుగుతుంది. మరియు ఏప్రిల్ 6వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త వారి ఇంటి పై బిజెపి జెండా ఎగరవెయ్యాలి అదేవిధంగా ప్రతి బూతులలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయాలి అదేవిధంగా 13 14వ తేదీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 13వ తేదీన అంబేద్కర్ విగ్రహాల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది 15 16వ తేదీలలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానించారని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానించిన తీరు ప్రజల్లోకి తీసుకెళ్లడం. ఇదే కాకుండా ఈనెల 27వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శిలు శ్రీనివాస్ , ఎం ఎల్ ఎన్ రెడ్డి ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కాశీనాద్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ , జిల్లా కన్వీనర్ సుభాష్ గౌడ్ , సంతోష్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ మధు , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,వెలుముల సిద్ధిరములు , రంజిత్ రెడ్డి , నారాయణ రెడ్డి, శంకర్, సంఘసాని రాజు, రాంరెడ్డి,నవీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ "బీసీ పోరు గర్జన" సభకు తరలివెళ్లిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించే "బీసీ ల పోరుగర్జన"సభలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్,పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ బీసీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలసి మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఢిల్లీ తరలి వెళ్లారు.

# ఎమ్మెల్యే బంధువర్గం కోసమే బ్రిడ్జి నిర్మాణం...

- **సీఎల్ రాజం...ఎమ్మెల్యే కుమ్మక్కై ప్రజాధనం వృధా చేస్తుండ్లు**
- **రియల్ ఎస్టేట్ ధర పెంచేందుకు ఎమ్మెల్యే కుట్రలు**
- **ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మిస్తే అనేక ప్రయోజనాలు**
- **40ఏండ్లు ఒకే కుటుంబానికి ఓట్లేసి ఆగమైపోతున్నం**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని ఎమ్మెల్యే తన బందువర్గ ప్రయోజనాల కోసమే గోదావరినదిపై రూ.300కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం మంథని గోదావరినది తీరంలో బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శివ్వారం నుంచి మంథని గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారని తెలిపారు. అయితే గోదావరినదిపై నిర్మించే బ్రిడ్జితో ప్రజలు ఎలాంటి ఉపయోగం లేదని, కేవలం ఎమ్మెల్యే బంధువర్గం ప్రయోజనాల కోసమేనన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో ఎమ్మెల్యే బంధువైన సీఎల్ రాజంకు 50ఎకరాల భూములు ఉన్నాయని, రియల్ ఎస్టేట్‌లో వాటి ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారన్నారు. మంథని గోదావరినది నుంచి కూచిరాజ్‌పల్లి వద్దనే రోడ్డు కలుస్తుందని, ఎక్కడా హైవేకు కనెక్ట్ లేదన్నారు. బ్రిడ్జి నిర్మిస్తే శివ్వారం వెళ్లిన ప్రజలకు అక్కడినుంచి చెన్నూర్ వెళ్లాలంటే సుమారు 20కిలో మీటర్ల మేర వెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిరిపురం వద్ద గోదావరనదిపై పెద్ద వంతెన నిర్మించారని, ప్రస్తుతం ఆ వంతెనపై నుంచి రాకపోకలు సాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో మంథని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. కేవలం బంధు మిత్రులు తప్ప



ఎలాంటి వ్యాపారలావాదేవీలు అటువైపు లేవన్నారు. వేలాలలో ఉన్న ఎమ్మెల్యే బంధువులతో పాటు సీఎల్ రాజం రియల్ ఎస్టేట్ భూముల ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి అన్నారు. అయితే తాము ఈ ప్రాంత ప్రజల అవసరాలను గురించి ఆనాడే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, అనేక ఏండ్ల క్రితం అడవిసోమన్‌పల్లి వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని నిర్మించిన బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థలో ఉందన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి ఉందని, ఆ బ్రిడ్జికి ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అవకాశాలు కల్పిస్తే కనీసం ప్రజల అవసరాలను గుర్తించడం లేదన్నారు. మంథనిలో పుట్టిన వాళ్లు నాయకులు అయితేనే గొప్పగా ఆలోచన చేస్తారని, అలాంటి వాళ్లకు అవకాశం ఇస్తే ఇప్పటికే మంథని ఆకాశం అంత అభివృద్ధి చెంది ఉండేదన్నారు. సీఎల్ రాజం, మంథని ఎమ్మెల్యే కుమ్మక్కై కుట్ర చేసి రూ.300కోట్ల ప్రజాధనం వృధా చేసేందుకు చూస్తున్నారని ఆయన వివరించారు. ప్రతిసారి ఓట్లు వేసి గెలిపించే మంథని ప్రజల గురించి ఆలోచించి ఉంటే బోయిన్‌పేట, గొల్లగూడెం, కూచిరాజ్‌పల్లి వాసులకు మేలు జరిగేలా రింగ్‌రోడ్డు నిర్మించాలన్నారు. అలాగే ఈ ప్రాంత ప్రజలపై ఎమ్మెల్యేకు చిత్త శుద్ధి ఉంటే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో ఎలాంటి ప్రయోజనాలు లేవనే విషయాన్ని గ్రహించాలని, కేవలం ఎమ్మెల్యే బంధువుల భూముల ధరల పెంపుకేననే విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు.

# ఇది ప్రజా ప్రభుత్వం కానే కాదు

## - ముమ్మాటికి నియంతృత్వ ప్రభుత్వమే

- **ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది.**
- **సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమి విక్రయాలను విరమించుకోవాలి**
- **సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ డిమాండ్**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పోలీసుల నిర్బంధాలతో నిరసనలు, పోరాటాలను ఆపడం ప్రజాపాలన కానే కాదని ఇది ముమ్మాటికి నియంతృత్వ పాలనేనని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ అన్నారు. అనంతరం ఈరోజు కేవల్ కిషన్ భవన్ లో సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విశ్వవిద్యాలయాలను విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన దశలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవరించడం సరైన పద్ధతి కాదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఆ భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని, వారిపై ప్రభుత్వం పోలీసులు తూర్పు క్యాంపస్ లోకి బుల్డోజర్లతో ప్రవేశించి ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి క్యాంపస్ తరంలో కూడా చదును మొదలు పెట్టారని చెప్పారన్నారు. ప్రశ్నించిన సెంట్రల్ యూనివర్సిటీ 60 మంది విద్యార్థులను పోలీసులు కర్కశంగా అరెస్టు చేసి, రాత్రి 10 గంటల వరకు కూడా మాదాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం ప్రజాపాలన ప్రభుత్వం ఎలా అవుతుందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా పోలీసులు వారిని సాయంత్రం 6 గంటల వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచుకోవడం, విద్యార్థినిలపై కూడా ఇంత కర్కశంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలిందని, అమ్మాయిల బట్టలు చింపారని, రక్తం కారేలా గీరడం, దూషించడం పైగా మరోసారి ఆందోళన చేయబోమంటూ వీడియో చేస్తేనే, అంగీకార పత్రం రాసిస్తేనే విడుదల చేస్తామని పోలీసులు విద్యార్థులపై ఒత్తిడి చేయడం అభ్యంతరకరమని, ప్రజాసామికమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో కూడా నియంతత్వ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థుల పైన, యూనియన్ యువకుల పైన పోలీసుల ఇంత ప్రజాసామిక నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సిపియం పార్టీ మెదక్ జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ మధ్యకాలంలో పార్టీ, ప్రజా సంఘాలు ఏ పిలుపు ఇచ్చిన ముందుగా సిపిఎం పార్టీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం




అరెస్టు చేస్తుందన్నారు. అరెస్టు చేసి ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందన్నారు. విశ్వవిద్యాలయాల 400 ఎకరాల భూముల వేలం పాట ప్రయత్నాలను వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విరవించుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూముల వేలం పాటను ఆపేందుకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, పోలీసుల నిర్బంధాలు, కేసులు తమ పార్టీకి కొత్తేమి కాదని, విద్యార్థుల పక్షాన సిపిఎం పార్టీ అండగా ఉంటుదని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అజ్జమర్రి మల్లేశం, కోరెంకల మల్లేశం, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- ఆరంభంలో ప్రగతిభవన్ కంచెలు తొలగించడం ...! నేడు ప్రజలపై నిర్బంధం ప్రయోగించడం..!!**

**- తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి - 400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేర రిజిస్ట్రేషన్ చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి : మల్లారపు ప్రశాంత్**




**వేములవాడ/సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారని,ఈ క్రమంలో హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జేసీబీలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని,జేసీబీలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి,విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘలనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్దరాత్రి నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ ఇతర నాయకులను ముందస్తుగా అరెస్టు చేయటం సరికాదనిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటి ఖండిస్తుందని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని,ఇలాంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని,ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు,విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి భరత్,నాయకులు రాహుల్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం.?

- ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతూ అధికారుల జేబుల్లో కాసులు
- జోనల్ కమిషనర్ అక్రమ నిర్మాణం సీరియస్ అయిన పట్టించుకోని వైనం
- స్థానికులు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా.?
- చైన్ మెన్ నాగయ్య సహకారంతో అక్రమ నిర్మాణాల జోరు







**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై జనార్ కమిషనర్ రవి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేసిన బేగంపేట సికింద్రాబాద్ సర్కిల్ ఏసిపి డిసిపిలు లెక్క చేయకపోవడం విడ్డూరంగా మారింది. మెమొరీ జారీ చేసిన అధికారుల అవినీతిలో మాత్రం మార్పు రాలేదని మామూలు తీసుకొని అధికారుల ఆదేశాల సైతం లెక్కచేయని దృష్టికి ఇక్కడ నెలకొన్నదని స్థానికులు మండిపడుతున్నారు. సికింద్రాబాద్ జోనల్ సర్కిల్లో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చూసీచూడనట్టుగా వివరిస్తున్నారని ఫిర్యాదుదారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అధికారులు, సిబ్బంది జేబుల్లో కాసులు వేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ పరిధిలో ఐదు డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని వివిధ దినపత్రికల్లో కథనాలు ప్రచురించిన ప్రజలు అధికారులకు తెలిపిన చూసి చూడనట్టు ఉంటున్నారని దీని వెనక లంచాలే కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నా కూడా అక్రమ నిర్మాణాలను అధికారులు ప్రోచేస్తున్నారంటే మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కి ఈ అక్రమ నిర్మాణాల గురించి ట్విట్టర్లో సీఎంఓ ఆఫీస్ కి ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదంటే అక్రమ నిర్మాణాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందా.? అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు చేపడితే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించిన ఎక్కడ కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులపై కేసులు పెట్టడం గాని అక్రమ నిర్మాణాలను కూల్చడం కానీ చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసిన సొమ్మును వారి చేబుల్లో వేసుకుంటూ అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

### సెక్షన్ ఆఫీసర్ ఏసీపీ సహకారంతో..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు భారీగా అవినీతికి పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. దానికి తోడు సెక్షన్ ఆఫీసర్, ఏసిపి బాల శ్రీనివాస్ సహకారంతో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఏసిపి ఇన్చార్జ్ కావడంతో పూర్తి బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నారని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### మెట్టుగూడ డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

మెట్టుగూడ డివిజన్ పరిధిలో పక్కింటి నెంబర్12%-7-%51 అక్రమ నిర్మాణం, పక్కింటి నెంబర్ 12%- 7 -%2 /34 ఏ అయిదు అంతస్థులు అక్రమ నిర్మాణం, కేశవ నగర్ లోని ఎదురింటి నెంబర్ 12%-7-%112/86 భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఇప్పటివరకు నోటీసులు జారీ చేయకుండా కేవలం లంచాల పైనే అధికారులు సిబ్బంది పని కానిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వివరణ కోసం చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్ ఏసీపి లకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తరని పూర్తిగా అవినీతిమయమైన సికింద్రాబాద్ సర్కిల్ సిబ్బంది, అధికారులపై జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చైన్ మెన్ లు దశాబ్దాలుగా ఇదే జోన్ లో ఉంటూ అక్రమ సంపాదనతో కోట్లకు పడగలెత్తారని వీళ్ళపై ఏసీబీ దాడులు చేపిస్తే భారీ తిమింగలాలు బయటపడతాయని స్థానికులు తెలుపుతున్నారు. కేవలం చిన్నపాటి ఉద్యోగంలోనే ఇంత భారీగా అక్రమాస్తులు సంపాదిస్తే ఇక సెక్షన్ ఆఫీసర్లు, ఏసీపీలు, డీసీపీలు ఎంత భారీ స్థాయిలో కోట్లు కొల్లగొట్టారో ఉన్నత అధికారులకే తెలియాలి. ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే జిహెచ్ఎంసి పూర్తిగా అవినీతిమయమైందని ఇందులో విజిలెన్స్ విభాగం ఉన్న నిరుపయోగమని వాళు కూడా అవినీతి అధికారులకు పూర్తిగా సహకరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకొని ఎసిబి విచారణకు ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది. రాజీవ్ యువ వికాస్ పథకములో స్వయం ఉపాధి ఆర్థిక సహాయం పొందిన వారికి కనీసం 60 %-80% సబ్సిడీ కూడా అందిస్తోంది.

**ముఖ్య సూచన :** ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదు..

### దరఖాస్తుకు కావాల్సినవి

1. ఆధార్ కార్డు 2. కుల, ధ్రువీకరణ పత్రం తప్పనిసరి (అన్ని కులాల వారికి ) 3. పాన్ కార్డు 4. ఫోటో 5. లబ్దిదారుడి ఫోన్ నెంబర్

**ఉపాధి అంశాలు :**

**ఏ. వ్యవసాయ అంశాలు**

1. ఎద్దుల బండ్లు 2. ఆయిల్ ఇంజిన్ 3. పంప్ సెట్ 4. ఎయిర్ కంప్రెషర్ 5. పత్తి సేకరణ యంత్రం 6. వేరుషనగ మిషన్ 7. వర్మీ కంపోస్ట్ 8. ఆయిల్ ఫామ్ పంట ఏ. పశుపోషణ 1. గేదలు 2. ఆవులు 3. డైరీ ఫారం 4. కోడిగుడ్ల వ్యాపారం 5. చేపల వ్యాపారం 6. మేకల పెంపకం 7. పాల వ్యాపారం 8. పౌల్ట్రీ ఫారం 9. గొర్రెల పెంపకం




### ఏ. సొంత వ్యాపారం

1. ఎయిర్ కూలర్ల వ్యాపారం 2. స్టీల్ సామాన్ల వ్యాపారం 3. ఆటోమొబైల్ షాపు 4. బేకరీ షాపు 5. గాజుల దుకాణం 6. హెయిర్ కటింగ్ షాపు 7. బుట్టల తయారీ షాపు 8. బ్యూటీ పార్లర్ షాపు 9. జనరల్ స్టోర్ 10. ఇటుకలు తయారీ వ్యాపారం 11. డిష్ టీవీ ల ఏర్పాటు 12 వడ్రంగి షాపు 13. సీసీ కెమెరాల రిపేర్ షాప్ 14. ఎలక్ట్రిక్ షాపు 20. బట్టల దుకాణం 21. కిరాణం జనరల్ స్టోర్ 22. జనరేటర్ షాప్ 23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్ 24. బంగారు నగల దుకాణం 25. పిండి గిర్ని కేంద్రం 26, హెరిటల్ ఏర్పాటు 27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు 28, ఐరన్ బిజినెస్ 29. లేడీస్ కార్నర్ 30, లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్ 31. పేపర్ ప్లేట్ల తయారీ 32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం 33. అగరబత్తుల తయారీ 34. మినీ సూపర్ బజార్ 35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్ 36. ఆటో టిఫిన్ సెంటర్ 37. మోటార్ మెకానిక్ 38. మోటార్ అండ్ పైప్ లైన్ 39. మటన్ షాపు 40. పాన్ షాపు 41. పేపర్ బ్యాగుల తయారీ 15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం 42. ఫోటో అండ్ వీడియో షాపు 16. మగ్గం టైలరింగ్ 17. చెప్పులు అమ్మే దుకాణం 18. పండ్ల వ్యాపార కేంద్రం 19. పండ్ల రసాల దుకాణం 48. స్ప్రే పెయింటింగ్ మిషన్ 49. స్టీల్ అండ్ సిమెంట్ 50. స్టిచింగ్ మిషన్ 51. సప్లయర్స్ షాపు 52. మిఠాయిల షాపు 53. టైలరింగ్ 54. వెల్డింగ్ షాపు 55. వాటర్ సర్వీసింగ్ సెంటర్ 56, కూరగాయల వ్యాపార షాపు 57. టిఫిన్ అండ్ టీ షాప్ 58. టీవీ మెకానిక్ షాప్ 59. సెల్ ఫోన్ రిపేర్ షాప్ 60. సిమెంటు ఐరన్ షాపు 61. సెంట్రింగ్ పరికరాల షాపు 62. చెప్పుల తయారీ షాపు 63. చికెన్ సెంటర్ 64. బట్టల వ్యాపారం 65. కాఫీ హొటల్ 66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు 67. కూల్ డ్రింక్ షాప్ 68. క్రేన్ 69. కర్రీస్ పాయింట్ 70. సైకిల్ మెకానిక్ 71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు 72 డీజిల్ ఆటో 73. డిజిటల్ కెమెరా షాపు 43. పిండి గిర్ని 44. ఫిల్టర్ వాటర్ కేంద్రం 45. రెడీమేడ్ బట్టల దుకాణం 46. చీరల వ్యాపారం 74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు 47. స్లాబ్ కటింగ్ మిషన్ 75. కూరగాయల దుకాణం. దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 చివరి తేదీ

# దేవాలయాలకు వెన్ను దన్నుగా పీఎం సాయి విరాళం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేవైఎమ్ జాతీయ కోశాధికారి, టీం సాయి స్థాపకుడు పి.ఎం. సాయి ప్రసాద్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఈ మేరకు మధురానగర్, మచ్చబోలారం 133 డివిజన్‌లోని శ్రీ వరసిద్ధి మహాగణపతి దేవాలయానికి 50,001 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇది తాము అభివృద్ధికి తోడ్పాటిచేసిన 32వ ఆలయం కావడం విశేషం అని టీం పీఎం సాయి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధికి తాను అంకితమైనానని, దేవాలయ నిర్వహణకు అవసరమైన సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యం ఆయన ధర్మ పరిరక్షణపైన గల నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనం అని టీం సాయి సభ్యులు వెల్లడించారు.

# 130 గ్రాముల గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న సిసిఎస్ పోలీసులు

**-ఎన్‌డీపీసీ చట్టం(ది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1985) ప్రకారం గంజాయి స్వాధీనం**

జగిత్యాల బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గం గ్రామంలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం రావటంతో సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా నాగిశెట్టి స్వామి, వయస్సు 21 సంవత్సరాలు, అంతర్గం గ్రామం అనే వ్యక్తి వద్ద 130 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ యొక్క ఆపరేషన్లో సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, ఎస్ ఐ జె రవీందర్, హెడ్ కానిస్టేబుల్ జె రమేష్, కానిస్టేబుల్ రమేష్ ,వినోద్ పాల్గొన్నారని తెలిపారు.




### ఎన్‌డీపీసీ చట్టం- ది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1985 :

ఒక్కసారి ఈ కేసుల్లో చిక్కుకుంటే జీవితమంతా దుర్భరమే. ఏళ్లతరబడి జైల్లో మగ్గిపోవాల్సిందే. ఎన్‌డీపీసీ చట్టం (ది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1985) ప్రకారం శిక్షలు అత్యంత కఠినంగా ఉంటాయి. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల ఉత్పత్తి, విక్రయం, కొనుగోలు, రవాణా, వినియోగం, నిల్వ ఇవన్నీ నేరాలే. అత్యంత కఠినంగా ఎన్‌డీపీఎస్ యాక్ట్ - గంజాయి కేసుల్లో చిక్కితే 20 ఏళ్లు కటకటాలే. ఒక్కసారి ఈ కేసుల్లో చిక్కుకుంటే జీవితమంతా దుర్భరమే. ఏళ్లతరబడి జైల్లో మగ్గిపోవాల్సిందే. ఎన్‌డీపీసీ చట్టం (ది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1985) ప్రకారం శిక్షలు అత్యంత కఠినంగా ఉంటాయి. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల ఉత్పత్తి, విక్రయం, కొనుగోలు, రవాణా, వినియోగం, నిల్వ ఇవన్నీ నేరాలే. ఇతర ఏ కేసుల్లోనైనా నిందితుడు నేరం చేశాడని పోలీసులు, ప్రాసిక్యూషన్ నిరూపించాలి. కానీ ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదైతే తాను ఆ నేరానికి పాల్పడలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత నిందితుడిదే. ఈ కేసుల్లో బెయిల్ రావడం చాలా కష్టం. తెలిసి కొందరు, తెలియక కొందరు ఈ విషవలయంలో చిక్కుకుని జీవితాల్ని నాశనం చేసుకున్నారు. వారి చీకటి అనుభవాలు చూసైనా పాఠాలు నేర్చుకుంటే మేలు. గంజాయి, డ్రగ్స్ను అణచివేసే విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంది. ప్రభుత్వం టీ ఎస్ నాబ్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక ఫోర్స్ గంజాయి సాగు నుంచి రవాణా, వినియోగం వరకూ ప్రతి దశలోనూ నిఘా పెడుతోంది. వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటోంది.

### 20 సంవత్సరాల వరకూ జైలుశిక్ష - మరణశిక్షకూ వీలు :

కిలో లోపు గంజాయి పట్టుబడితే దాన్ని చిన్నమొత్తంగా, 20 కిలోలు అంతకంటే ఎక్కువ పట్టుబడితే దాన్ని వాణిజ్యపరంగా పరిగణిస్తారు. 20 కిలోలు అంతకంటే ఎక్కువ గంజాయితో దొరికితే పది సంవత్సరాలకు తక్కువ కాకుండా, 20 ఏళ్ల వరకూ జైలుశిక్ష. రూ.లక్షకు తక్కువ కాకుండా జరిమానా విధిస్తారు. కిలో గంజాయితో పట్టుబడినా పదేళ్ల వరకూ జైలుశిక్ష, జరిమానా పడుతుంది. ఏవైనా రెండు, అంతకుమించిన కేసుల్లో దోషిగా తేలితే 30 సంవత్సరాల జైలుశిక్ష లేదా మరణశిక్ష విధించేందుకూ ఎన్‌డీపీఎస్ చట్టంలో అవకాశముంది. డ్రగ్స్, గంజాయి సేవిస్తే సంవత్సరం జైలు గంజాయి సహా మత్తు పదార్థాలు వినియోగించడం, సేవించడమూ నేరమే. వాటిని సేవిస్తూ పట్టుబడితే ఆరు నెలల నుంచి ఏడాది వరకూ జైలుశిక్ష. రూ.10,000ల నుంచి రూ.20,000ల వరకూ జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

ఇవన్నీ నేరాలే : గంజాయి, మత్తు పదార్థాల సాగు, ఉత్పత్తి, తయారీ, కలిగి ఉండడం, విక్రయం, కొనుగోలు, రవాణా, నిల్వ, వినియోగించడం, ఎగుమతి, దిగుమతి. అందుకు ప్రయత్నించడం. ప్రేరేపించడం. కుట్ర చేయడం.

### ఆ పోర్టల్‌లోకి పేరు చేరితే - పాస్‌పోర్టులూ రావు :

గంజాయి, మత్తు పదార్థాల కేసుల్లో ఒక్కసారి అరెస్టయితే చాలు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించే నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ అరెస్టెడ్ నార్కో-అఫెండర్స్ (నిదాన్) పోర్టల్‌లో పేరు నమోదైపోతుంది. వారికి పాస్‌పోర్ట్ జారీచేయరు. దాంతో విదేశీయానం ఆశలకు నీళ్లొదులుకోవాల్సిందే.

**ప్రజాప్రశ్న EFFECT**

# నీటితో నిండిన పెద్ద గోతిని పూడ్చి వేసిన మున్సిపల్ అధికారులు

- జగిత్యాల శ్రీరామ థియేటర్ రైతు బజార్ వద్ద పెద్ద గొంతుతో పొంచి ఉన్న ప్రమాదం
- "ప్రజా ప్రశ్న" కథనానికి స్పందించి ద పూడ్చివేసిన అధికారులు
- "ప్రజా ప్రశ్న" దినపత్రికకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు



**జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)** జగిత్యాల పట్టణం లో శ్రీరామ థియేటర్ దగ్గర రైతు బజార్ వద్ద నీటితో నిండిన పెద్ద గోతి తవ్వి వదిలేశారు. ప్రజా ప్రశ్న న్యూస్ పేపర్ లో "గోతులు తవ్వారు... నిర్లక్ష్యంగా వదిలేశారు" అనే శీర్షికతో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. మార్కెట్ నుంచి వెళ్లే వాహన దారులకు ప్రమాదలు జరుగుతున్నాయని అటునుంచి వెళ్ళే ప్రజలు. పాదచారులకు, వాహన దారులకు, శ్రీ రామ థియేటర్ లో సినిమాకి వెళ్ళే ప్రేక్షకులకి, ముఖ్యంగా మార్కెట్ కు వచ్చి వెళ్ళే వారికి ప్రాణ గండంగా మారిందని ఆరోపించిన విషయం తెలిసిందే. రోజూ రద్దీగా వుండే ఇలాంటి మార్కెట్ ప్రదేశంలో పెద్ద గోతి తవ్వి వదిలేయడాన్ని ప్రాణ గండంగా మారిందని, అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరిన విషయం తెలిసిందే. ప్రజా ప్రశ్న న్యూస్ పేపర్ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఇంజనీర్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. శ్రీరామ థియేటర్ దగ్గర రైతు బజార్ వద్ద నీటితో నిండిన పెద్ద గోతిని పూడ్చి వేసి అటునుంచి వెళ్ళే ప్రజలు. పాదచారులకు, వాహన దారులకు, శ్రీ రామ థియేటర్ లో సినిమాకి వెళ్ళే ప్రేక్షకులకి, ముఖ్యంగా మార్కెట్ కు వచ్చి వెళ్ళే వారి సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


ప్రజాప్రశ్న

గోతులు తవ్వారు... నిర్లక్ష్యంగా వదిలేశారు

ప్రజలకు, విద్యార్థులకు, హాస్పిటల్స్ వెళ్ళే వారికి ప్రాణ గండంగా మారింది

### ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం:మున్సిపల్ కమిషనర్ స్పందన

జగిత్యాల మున్సిపల్ పరిదిలో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని, జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588